**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   శనివారం 18 జనవరి 2025   పేజీలు : 6 వెల : 2.00


## సింగపూర్ లో రేవంత్ రెడ్డి బృందం బిజీ బిజీ



**మన వార్త** తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ బృందం పర్యటిస్తోంది. ఈ టూర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో రేవంత్ సంభాషించారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ సమక్షంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఈరోజు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.సింగపూర్ ఐటీఈ.. పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు అరెస్ట్..




**మన వార్త** గిరిజనుల ఆందోళనకు మద్దతు తెలిపిన ఎంపీ రఘుందన్ రావు. శుక్రవారం స్వయంగా వెలిమల తండాకు వెళ్లి ఆందోళనలో పాల్గొన్నారు. ఉదయం నుండి గిరిజనులకు మద్దతుగా రోడ్డుపై బైఠాయించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వచ్చి గిరిజనులకు న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ఎంపీ బీష్మించుకుర్చున్నారు. ఎంపీ రఘునందన్ రావు ఆందోళన నేపథ్యంలో పలిమెల తండాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు రఘునందన్ రావును అరెస్ట్ చేశారు. రఘునందన్ రావును అదుపులోకి తీసుకునే క్రమంలో బీజేపీ కార్యకర్తలు, గిరిజనులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. ఉద్రిక్త పరిస్థితుల నడుమనే ఎంపీ రఘునందన్ రావును అదుపులోకి తీసుకుని పఠాన్ చెరు పీఎస్‌కు తరలించారు పోలీసులు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### సొంత నియోజకవర్గంలో గాడిదపై పాడి కౌశిక్ రెడ్డి

## దిష్టి బొమ్మ ఊరేగింపు



**మన వార్త** హుజురాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను గాడిదపై ఊరేగించారు.పాడి కౌశిక్ రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడుతూ హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు ఈ విధంగా నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మకు చీర, పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డికి, బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనిపై యూత్ కాంగ్రెస్ లీడర్లు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు పాడి కౌశిక్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత కౌశిక్ రెడ్డికి లేదని అన్నారు. అలాగే ఆయనపై ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.

## మాకు రేషన్ కార్డులు రావా?



అధికారుల తప్పిదంతో సర్వే లిస్టులో మాపేర్లు గల్లంతయ్యాయి. మాకు రేషన్ కార్డులు రావా' అంటూ పాలమాకుల గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గురువారం నంగునూరు, పాలమాకుల, గట్లమల్యాల, సంతోష్‌నగర్, కోనాయిపల్లి గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. పాలమాకులలో తహసీల్దార్ సరిత అధికారులతో కలిసి గ్రామానికి చేరుకొని ఇంటింటా సర్వే చేపట్టారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని ప్రశ్నించారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జాబితా ప్రకారం సర్వే చేస్తున్నామని తహసీల్దార్ సమాదానం ఇచ్చారు. గ్రామంలో సుమారు 900 మంది కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. పూర్తి జాబితా వచ్చేంత వరకు సర్వే చేయవద్దని అడ్డుకున్నారు.సర్వేను అడ్డుకోవద్దని అధికారులు చెప్పినా వినకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తుల వినతి మేరకు తహసీల్దార్ సరిత కలెక్టర్, సివిల్ సప్లై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. వారి సూచన మేరకు గ్రామస్తుల నుంచి మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. అలాగే నంగునూరు, కోనాయిపల్లి గ్రామాల ప్రజలు కూడా సర్వేలో తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

### కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం లంచం డిమాండ్ ఏసీబీకి

## రెడ్ హ్యాండెడ్ గా ఆర్ఐ దొరికాడు




రంగారెడ్డి జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం లంచం డిమాండ్ చేస్తూ ఓ ఆర్ఐ అడ్డంగా దొరికిపోయాడు. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.జిల్లాలోని హస్తినాపురం ఊర్మిళ నగర్ లో నివాసముంటున్న డిండి అర్ఐ శ్యామ్ నాయక్ ను తన ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.దిండి మండలం పడమటి తండా కు చెందిన పాండు నాయక్ తన కూతురుకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కు విషయంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు ఆశ్రయించారు.కల్యాణ లక్ష్మి చెక్కు విషయంలో ఆర్ఐ రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు బాధితుడు. మొదటి విడతగా రూ. 5వేలు తీసుకున్న ఆర్ఐ రెండోసారి రూ. 5వేలు తీసుకుంటుండగా.. ఇంట్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.

## పాత రేషన్ కార్డులపై మంత్రి పొన్నం క్లారిటీ



**మన వార్త** పాత రేషన్ కార్డులపై బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా కొత్తగా పెళ్లి అయిన వారు, మార్పులు చేర్పులకు అర్హత ఉండి కూడా ఇబ్బంది పడుతున్నవారికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు.జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుండారపు శోభ శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్ల 81 లక్షల మందికి 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని, రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని, ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే దానిని నమ్మవద్దన్నారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ ల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందన్నారు. అలాగే వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు రూ. 12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నే అన్నారు. అనంతరం మండలంలోని దుద్దెనపల్లి, ఎక్లాస్పూర్, సోమారం, గర్రెపల్లి, బూడిదపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుండారపు శోభ శ్రీనివాస్, సైదాపూర్ సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మేకల రవీందర్, లంక దాసరి అరుణ మల్లయ్య, చాంద్ పాషా, చైతన్య కొండాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సాయి, గోపగోని నవీన్ కుమార్, గొల్లపల్లి యాదగిరి, చల్లూరి రవీందర్, బైరి రాజు, భాస్కర్ నాయక్ ఉన్నారు.

## మంచి మాట...

నీ కష్టాన్ని చూసి ఇంకెవరో నవ్వితే
నవ్వనీ ఏం పర్వాలేదు..
కానీ.. నువ్వు మాత్రం ఇంకొకరి
కష్టాన్ని చూసి ఎప్పుడూ నవ్వకు

# సినీ ఫక్కీలో ఏటీఎం డబ్బు దోపిడీ



**జహీరాబాద్, జనవరి 17 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం సరిహద్దు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా కేంద్రంలో ఎస్బీఐ ఏటీఎం లో నగదు జమ చేయడానికి వెలుతున్న సిబ్బందిపై దుండగులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. ఎస్బిఐ ఏటీఎం లో జమచేయడానికి సిద్దంగా ఉంచిన 97 లక్షల రూపాయలు నగదు ఉన్న పెట్టెను దుండగులు తస్కరిస్తూ ఏటిఎం సిబ్బందిపై నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి ద్విచక్ర వాహనంపై పారిపోయారు. దుండగులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఏటిఎం సిబ్బంది చనిపోగా ఒకరికి బుల్లెట్ గాయంతో ఆసుపత్రిలో చేరారు. జిల్లా కేంద్రమైన బీదర్ నగరం నడిబొడ్డులో పట్టపగలే భయంకర సంఘటన జరగడంతో బీదర్ శివారు గ్రామాలతో పాటు జహీరాబాద్ ప్రాంతంలో ఆందోళనలు చెలరేగాయి. దోపిడీని అడ్డగించే ప్రయత్నం చేసిన ఏటిఎం సిబ్బంది పై దుండగులు కాల్పులు జరిపి భీభత్సం సృష్టించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని చిరాక్ పల్లి, గంగ్వార్ కూడలీ లలో పోలీసు సిబ్బంది దోపడీ దొంగల గాలింపు చర్యల్లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు.

# నెలపక్షం రోజుల్లో అక్కా చెల్లెళ్ళు మృతి



**–అనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..**

**జహీరాబాద్, జనవరి 16 (టైమ్‌టుడే):** నెల పక్షం రోజుల్లో ఇద్దరు అక్కా చెల్లెళ్ళు అనుమానాస్పదంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో ఈ బాధాకర సంఘటన జరిగింది. వారం రోజుల క్రితం అదృశ్యమైన వైష్ణవి (10) తండ్రి మధుగడ్డ సతీష్ గురువారం సంగాపూర్ గ్రామంలోనే ఓ బావిలో శవమై తేలింది. కొన్ని రోజుగా తన తల్లి దగ్గరకు పోతానని మారాము చేసేదని, అందులో భాగంగానే ఈ నెల 9 న మధ్యాహ్న సమయంలో బట్టలు తీసుకుని వెళ్లిపోయి ఈ రోజు అనగా జనవరి 16 గురువారం ఉదయం కాశీరెడ్డి వ్యవసాయ బావిలో శవం ఉందని, అదే గ్రామస్తుడైన ఉప్పరి శ్రీకాంత్ ద్వారా విషయం తెలిసిందని, మృతురాలి నానమ్మ మధుగడ్డ సమ్మమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించింది. సమ్మమ్మ పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు జహీరాబాద్ డివిజన్ పరిధి రాయికొడ్ పోలీసులు. నెల రోజుల క్రితం వైష్ణవి చెల్లెలు హారిత (6) తండ్రి మధుగడ్డ సతీష్ ఇంట్లోనే అనుమానాస్పదం గా చపోయింనిది. అప్పుడు ఆ అమ్మాయి మృతిపై ఎవరు కూడా పిర్యాదు చెయ్యలేదని గతంలోనే మీడియా తో పోలీసు అధికారులు చెప్పారు. వైష్ణవి తల్లి తండ్రులు అనిత, సతీష్ ల మధ్య కుటుంబ కలహాలు జరిగి గత కొంత కాలం క్రితం అనిత ఇంటి నుండి వెళ్లి పోయిందని మృతురాలి నానమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కొడుకు సతీష్ వారి ఇద్దరు కూతుర్లు తనతో కలిసి ఉ ంటున్నట్లు తెలిపింది. నెల క్రితం చిన్న కూతురు హరిత అంత్యక్రియలకు కూడా తల్లి అనిత రాలేదని తెలిపింది. తన మనవరాళ్లు ఇద్దరు ఒకరి తర్వాత ఒకరు చనిపోవడం బాధగా ఉందని, న్యాయం చేయాలని కోరుతుంది.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు



**మహబూబ్ నగర్. జనవరి 17. (మన వార్త ప్రతినిధి ):** రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టినట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో పట్టణంలో నీటి సరఫరా చేయడానికి నూతనంగా ఐదు వాటర్ ట్యాంకులు (ట్రాక్టర్) ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలో ఎక్కడ కూడా నీటి కష్టాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లకు తాళం చెవి లను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ కౌన్సిలర్లు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులు కుక్కలను తక్షణం పట్టించండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 ( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ లో భాగంగా సూపర్ చెక్ నిమిత్తం 23 వ, వార్డు లో పర్యటించిన కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గౌరవ శేషాంజన స్వామి గారిని 23వ వార్డ్ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ వై.శ్రీనివాస్రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి వారితోపాటు వార్డులో పర్యటించి 23వవార్డు తోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజలు ఎదురుకుంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారులికొత్తగూడెం పట్టణంలో అన్ని వార్డులు బస్తీలలో కోతులు బెడద తీవ్రంగా ఉందని కుక్కలు కూడా విపరీతంగా పెరిగిపోయాయని వృద్ధులను పిల్లలను గాయపరుస్తూ దాడులు చేస్తున్నాయని తక్షణమే బోన్లు తెప్పించి కుక్కలను కోతులను పట్టించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారులి.అదేవిధంగా గతంలోనిధులు మంజూరై పెండింగులో ఉన్న ఇంటి నెంబర్లతో కూడిన వీధి బోర్డులను అన్ని వార్డులో అన్ని బస్తీలో తక్షణం పెట్టించాలని చెప్పారులిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లను, ఇళ్ల స్థలాలను, రేషన్ కార్డులను, పింఛన్లను అర్హులైన పేదలందరికీ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారులిఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు వార్డు ఎంక్వయిరీ ఆఫీసర్ జి .కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు పెద్దలు కత్తెర రవీందర్, బండి సుభద్ర, రేణుక, విజయ, లక్ష్మి, లక్ష్మీనారాయణ, గౌస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ వద్దు పల్లె ప్రాంతాలు ముద్దు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 మన వార్తా** ప్రతినిధిసుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేయడం వలన పల్లె ప్రాంతాల ప్రజలపై పన్నుల భారం తప్ప అదనంగా అభివృద్ధి ఏమి ఉండదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.ఏడు గ్రామ పంచాయతీల కార్పొరేషన్ విలీన వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార జాతాకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీదేవి పల్లి, మంగపేట, నరసింహసాగర్ గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకట్టించిందనీ సుజాతనగర్ మండలం ప్రస్తుతం ఇంకా గ్రామీణ స్వరూపంతోనే ఉందనీ అన్నారు. ఈ నిర్ణయం వలన పచ్చని వ్యవసాయ భూములను నాశనం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టడం తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు.మండలంలో సుమారు ఐదువేల మంది వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారనీ తెలిపారు.సుజాతనగర్ మండలంలో చిన్న సన్న కారు రైతులు, చిన్న చిన్న చేతివృత్తిదారులు, కూలీలు వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలపై పని చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ అన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన ఉపాధి హామీ పథకం రద్దయి వ్యవసాయ కూలీలకు పని దొరక్క బతుకు కష్టంగా మారుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడు గ్రామాలు కూడా పేద రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తిదారులు అధికంగా ఉండి ఇంకా అర్బన్ స్వభావం రాని గ్రామాలుగా ఉన్నాయని తెలిపారు.సుజాత నగర్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సుజాత నగర్ మండలం ఏర్పడి పట్టుమని పది సంవత్సరాలు కూడా కాలేదని ఇంకా మండల కేంద్రంగానే పూర్తి స్థాయి అభివృద్ధి కానీ ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజల ఉ పాధి దెబ్బ తినడమే కాకుండా అధిక పన్నుల భారం కూడా పేదలపై పడే అవకాశం ఉందనీ,అందుకని పేద వ్యవసాయ కూలీలు చిన్న సన్నకారు రైతులు చేతివృత్తులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అర్బన్ స్వభావం రాని సుజాత నగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మండల కేంద్రంగానే సుజాతనగర్ ను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాళంగి హరికృష్ణ రైతు సంఘం నాయకులు కున్సోత్ ధర్మ వీర్ల రమేష్ కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ రావు బాణోత్ కుమారి కొండె కృష్ణ బాణోత్ జ్యోదిరామ్ నల్లగొపు పుల్లయ్య కున్సోత్ కిషన్ కున్సోత్ సునీల్ దారవత్ వీరు మోతి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 17. (మన వార్త ప్రతినిధి ) :**

పేద ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన హృద్రోగ నిపుణులు డాక్టర్ విజయ నారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన అభయప్రధ ఆసుపత్రి ని ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పైన ప్రజలు ఉంచుకొన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ నారాయణ, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జె.రాంమోహన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డాక్టర్ వెంకట్రామి రెడ్డి, డాక్టర్ కె ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఐక్యత అవసరం



**–ఈనెల 18న కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు రాష్ట్ర విలీన సదస్సు ను జయప్రదం చేయాలని ప్రచారం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

నూతన చట్టాల పేరుతో కార్మికుల హక్కులు కాలరాస్తూ,కార్మికులను బానిసలుగా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు యూనియన్లు ఈనెల 18 వ తారీఖున కొత్తగూడెం లో రాష్ట్రస్థాయిలో విలీనం కాబోతున్నాయని ఈ సందర్భంగా కొత్తగూడెంలో జరిగే భారీ ప్రదర్శన, రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కొత్తగూడెం హెడ్ ఆఫీస్,మరియు వివిధ డిపేర్ట్మెంట్ లలో ప్రచారం చేయడం జరిగింది. అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని వారు అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒకపక్క కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నూతన చట్టాల పేరుతో కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వారు అన్నారు.ఈ నూతన చట్టాలతో కార్మికులు బానిస వర్గంగా మారిపోతున్నారని బ్రిటిష్ కాలం నాటి బానిస వ్యవస్థ అమలు చేయడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తెచ్చిందని వారు అన్నారు. కార్మికుల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం పోరాడుతుందని ఈ క్రమంలోనే రెండుగా ఉన్న ఐ ఎఫ్ టి యు లు విలీనం అవుతున్నాయని వారు అన్నారు.కావున ఈ సదస్సుకి ముఖ్య వక్తలుగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ,సాధినేని వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాస్,పి.ప్రసాద్ (పిపి), బూర్గుల ప్రదీప్,ఈ ర్యాలీ సదస్సు కి కార్మికులు,కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లిసింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు – ఐఎఫ్టియు ) రాష్ట్ర నాయకులుఎన్.సంజీవ్,రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, మోత్కూరి మల్లికార్జున్ రావు,మణెమ్మ,రాధ,నాగలక్ష్మి,కరణ,కృష్ణ,లి లతో పాటు వివిధ డిపార్ట్మెంట్ లలో కార్మికులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆజాద్ అధికార్ సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ ధుర దాస్ రెడ్డి ఆధ్వర్యంలో.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాల్, రాష్ట్ర అధ్యక్షులు అభయ్ దీప్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా తన పుట్టిన ఊరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలనే ఆలోచనతో పార్టీలోకి రావడం జరిగిందని చెప్పారు. జాతీయ అధ్యక్షులు మాజీ ఐపీఎస్ అమితాబ్ ఠాకూర్ సిద్ధాంతాలకు జాతీయ ప్రధాన కార్యదర్శి మధురేంద్ర సింగ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలను చేపట్టానని తెలిపారు. దేశ జనాభాలో యువత 65 శాతం ఉందని తెలియజేశారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రం మొత్తం పార్టీని విస్తరింప చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి కలిగిన వారిని ఆజాద్ అధికార్ సేన ఆహ్వానిస్తుందని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ అన్యాయం అనిచివేత మరియు అవినీతికి వ్యతిరేకంగా గళమెత్తాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# పనికిరాని రాజకీయం.. పనికిమాలిన పాలన చేసింది మీరే



**–కేటీఆర్ కు నోటి దూల ఎక్కువైంది...**

**–అతి త్వరలో కేటీఆర్ చేసిన స్కాములు బయటకోస్తాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 17 మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2014 2018 మేనిఫెస్టోలో చెప్పిన అంశాలు మీరు చేసింది గుండు సున్నా..కె టి ఆర్. 20 శాతం కూడా మీరు చేయలేదు , అధికారం కోల్పోయిన తర్వాత నిద్ర పట్టక ఏది పడితే అది మాట్లాడు తున్నావు. మీరు 10 సంవత్సరాలలో రైతుల కోసం 84 కోట్లు ఖర్చు చేస్తే మేము ఒక్క సంవత్సరంలోనే సుమారుగా 50 వేలకు కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేశాం. 24 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లు రైతుల కోసం రుణమాఫీ చేశాం. మీరు రైతుబంధు కింద రైతులకు మిత్తి మాత్రమే చెల్లించారు. సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని మేము చెప్పాం. రోడ్లకు , రియల్ ఎస్టేట్ వెంచర్లకు , గుట్టలకు మేము ఇవ్వము. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయుము మీరు చేసినట్టుగా..ఓ పక్క నువ్వు హెచ్ఎండిఏ నిధులు నీ దోస్తుల కోసం ఖర్చు చేశావు. తెలంగాణ ఇచ్చింది యూపీఏ ప్రభుత్వం అనే సోయి కూడా నీకు లేదు కేటీఆర్. మీ కుటుంబం అంతా పోయి సోనియాగాంధీ కాళ్ళు మొక్కిన ఫోటోలు ఇంకా ఉన్నాయి అనేది మర్చిపోకు. నువ్వు యువరాజుగా , మీ నాయన రాజుగా నియంత పోకడ పోయి రాష్ట్రాన్ని అప్పుల అపాలు చేశారు. మాకు ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది నాలుగు సంవత్సరాలలో అన్ని స్కీములు అమలు చేసి చూపిస్తాం. చేయకుంటే ప్రజలే మాకు బుద్ధి చెప్తారు నువ్వు కాదు.ఒక మంచి ప్రతిపక్ష నాయకులుగా వాస్తవాలు మాట్లాడు. నోటి దూలతో మాట్లాడకు , రైతు రుణమాఫీ , ఉచిత బస్సు , ఉచిత విద్యుత్ , 500 కే గ్యాస్ సిలిండర్ ఇవన్నీ నీకు కనిపిస్తలేవా కేటీఆర్.కె టి ఆర్ కి మెంటల్ ఎక్కింది..అతి త్వరలో మెంటల్ ఆస్పత్రికి వెళ్లడం ఖాయమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## తెలుగుప్రభ క్యాలెండర్ రూపకల్పన అభినందనీయం




**–రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి...**

**వేములవాడ ఆర్ సి, జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**తెలుగు ప్రభ దినపత్రిక నూతన సంవత్సర–2025 క్యాలెండర్ ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో కె వినోద్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుప్రభ పాత్రికేయులకు ఈవో వినోద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుప్రభ క్యాలెండర్ రూపకల్పన అభినందనీయం అని ప్రశంసించారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజశ్రేయస్సుకు పాటు పడాలని పేర్కొన్నారు. తెలుగుప్రభ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి (ఆర్సీ) వొడ్యాల వేణు, టెంపుల్ డి ఈ పి మహిపాల్ రెడ్డి మై వేములవాడ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్,పసుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 17 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు ఆయన యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి , తుర్కపల్లి మండలం వెలుపులపల్లి , బొమ్మలరామారం మండలం ప్యారారం గ్రామం , బీబీనగర్ మండలం మరియు గ్రామ పంచాయతీ , భువనగిరి మండలం అనంతారం గ్రామలలో రైతు భరోసా , రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా సర్వే నంబర్లు లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను , అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ రైతుతో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని , దానిలో ఎంత మేరకు ఇల్లు , ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా చెల్లిస్తుందని , లే అవుట్లు చేసిన భూములు , రాళ్లు , రప్పలు , నాలా కన్వర్షన్ , చేసిన భూములు , సాగుకు అనువుగా లేని భూములను నిశితం గుర్తించి రైతు భరోసా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం పలు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి సభ్యులతో మాట్లాడారు ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు వుంటారని , ఏమి వృత్తి చేస్తారు , ఇల్లు ఎవరి పేరు మీద ఉందని , ఏమైనా పొలం వుందా అని వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ దేశ్య , వ్యవసాయ అధికారి సుధా రాణి , తుర్కపల్లి ఎంపీడీవో ఝాన్సీ భాయ్ , శ్రీ ఉమా , బొమ్మలరామారం తహసీల్దార్ శ్రీనివాస్ , బీబీనగర్ తహసీల్దార్ , భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు బాధ్యత పోస్టర్ ఆవిష్కరణ




**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** మంచిర్యాల జిల్లా రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా డిసిపి ఎగ్గడి భాస్కర్ గారిచే రోడ్డు భద్రత సంబంధించిన కరపత్రములు , పోస్టర్లు ఆవిష్కరింప చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి, సంతోష్ కుమార్ , వాహన తనిఖీ అధికారులు కిషోర్ రెడ్డి, రంజిత్, సూర్య తేజ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ నూతన కార్యవర్గం ఎన్నిక..



**–చెక్కపల్లి గ్రామం లయ యూత్ క్లబ్..**

**ఇల్లంతకుంట జనవరి: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో కబడ్డీ లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ తుపాకుల వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రావణ్,సింగారపు ప్రశాంత్.గేమ్ ప్రెసిడెంట్ ఎడపెల్లి మహేష్,జాయింట్ సెక్రెటరీ సింగారపు రాజు.గేమ్ సెక్రెటరీ బి.అరవింద్ సలహాదారులు చొప్పరి మల్లయ్య ఎడపెల్లి అనిల్ వంగ పరుశు రాములు యూత్ సభ్యులు మాకు సహకరించిన వారికి యూత్ సభ్యులకు ఇకముందు కూడా క్రీడాకారులకు మంచి మంచి కార్యక్రమాలు సేవలు అందిస్తామని ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్. జనవరి 17. (మన వార్త ప్రతినిధి ) :** ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో తెలంగాణ మెడికల్ ఉద్యోగుల సంఘం మరియు కాంటాక్ట్ వర్కస్ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి లో పనిచేయడం డ్యూటీ గా కాకుండా బాధ్యత గా భావించాలని, ఆసుపత్రి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రోగులను ఆప్యాయంగా పలకరించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మన జిల్లా జనరల్ ఆస్పత్రి కి మంచి పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ సామ్యూల్, బెజ్జగం రాఘవేంధర్, ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం కొరకు బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుంది



**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన తమ వంతు కృషి చేస్తామని,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళా జనాభా ప్రాతిపదికపై ,మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులను కేటాయించాలని కొండ దేవయ్య శుక్రవారం రోజున వేములవాడ బీసీ సాధికారిత సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ అన్నారు.ప్రస్తుతం రిసోర్స్ పర్సన్స్ గా పనిచేస్తున్న మహిళల ద్వార,వారి సహకారంతో ,రాష్ట్రం లోని మహిళలను చైతన్య పరుస్తూ,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేపట్టుచున్న సంక్షేమ పథకాలను వినియోగించుకునే లాగ అవగాహన కల్పించుటకు , రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన గ్రామ,మండల, జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తామని కొండ దేవయ్య అన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మహిళ సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ,వాటి ప్రచారం వాటిపైన సరియైన అవగాహన లేకుండడం వలన ,మహిళల కొరకు చేపట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో వినియోగం జరుగడం లేదని,అందుకుగాను బీసీ సాధికారిత సంఘం పక్షాన అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుస్సాపూర్ శంకర్ అన్నారు.గతంలో కులవృత్తులపైన ఆధారపడి దర్జాగా,అట్టడుగు,బడుగు,బలహీన వర్గాలు జీవనాన్ని సాగించారని,నేడు రోజు,రోజుకు కులవృత్తులు అంతరించిపోతుండడంతో ,పురుషులతో పాటుగా మహిళలకు కూడ ఉపాధి కరువైందని ,మహిళలను చైతన్య పరుస్తూ,వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉన్నదనీ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాజినేని రాజేందర్ అన్నారు.మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు ఏమాత్రం సరిపోవడం లేదని,మహిళా జనాభా ప్రాతిపదికపై రానున్న 2025–2026 ఆర్థిక సం!!లో ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.సమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధికార ప్రతినిధి మైలారం రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఎల్లారెడ్డిపేట్ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీసుల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ని జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ–చలాన్ మరియు పాస్పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజలు,బాదితులు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

## అంగరంగ వైభవంగా స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణ మహోత్సవం



**–సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 17 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కైంకర్యములలో భాగంగా శుక్రవారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనంను ఆలయ అర్చకులు నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. వేద మంత్రోచ్చారణలతో శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అర్చించి మహా మంగళహారతులను సమర్పించారు. భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశుతులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. నేటి ఉదయం నుండి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ , మురళీకృష్ణలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ గాడిదపై ఊరేగింపు..



**హుజురాబాద్,జనవరి 17( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు చీర, పూలు, గాజులు పెట్టి కాంగ్రెస్ నేతలు గాడిదపై ఊరేగింపు చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ,ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగించి హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ని మంత్రులను దూషించడం మానుకోవాలని అన్నారు. తన నోటి దురుసుతో సంచనల కొరకు మీడియాలో కనబడాలని తాపత్రయం పడడం మానుకోవాలని హెచ్చరించారు. మరోసారి సీఎం, మంత్రుల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాదులో కౌశిక్ రెడ్డిని అడుగడుగున అడ్డుకొని భౌతిక దాడులకు దిగాల్సి వస్తుందని చల్లూరి రాహుల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ.మండల,కమిటీలు,కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు,పట్టణ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా మహమ్మద్ రషీద్..



**హుజురాబాద్,జనవరి 17( మన వార్త ప్రతినిధి):** సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా మహమ్మద్ రషీద్ పదోన్నతి పొందారు. రషీద్ హనుమకొండ జిల్లాలో రెండు సంవత్సరాలు పనిచేసిన అనంతరం డిప్యూటేషన్ పై హుజురాబాద్ లో సెరికల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. అంతేకాకుండా జూలై 2024 నుండి జిల్లాలో ఒకే ఒక అధికారిగా పట్టు సాగు చేస్తున్న రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ పట్టు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్న పాపయ్యపల్లి రంగాపూర్ గ్రామాలకు ప్రత్యేక అధికారిగా పనిచేశారు. శాఖా పరమైన అర్హతలు ఉన్నందున రసీదును సహాయపట్టు పరిశ్రమ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ యాస్మిన్ భాష ఉత్తరుడు జారీ చేశారు.

## నార్లాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం భూమి పూజ కార్యక్రమం



**జనవరి17బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** పరకాల నియోజిక వర్గ ప్రదాత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నార్లాపూర్ గ్రామానికి ఉపాధి హామీకి సంబంధించిన నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి 25లక్షల నిధులు కేటాయించారు.కావున ఈరోజుహౌ నార్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో నార్లాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారి %రాజు%, రాష్ట్ర నాయకులు శనిగరపు వీరేశం, పరకాల మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికుడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు సాంబయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమురవెల్లి సదానందం,గ్రామ సీనియర్ నాయకులు పింగిలి ప్రతాప్ రెడ్డి,మేరుగు కొమురయ్య, ఒనగోని సంతోష్, కొత్తపల్లి విఠల్, శనిగరపు పోచయ్య, రాజు, శ్రీనివాస్, బొల్లె దుర్గయ్య, నిగ్గుల రమేష్, కొత్తపల్లి రాజేశ్వర్ రావు, పింగిలి అనిత మరియు గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఓ అబద్ధాలకోరు..



**–బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు..**

**జమ్మికుంట, జనవరి 17( మన వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అబద్ధాల కోరు అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఒక ప్రకటన లో ఆరోపించారు. 6 గ్యారెంటీల పేట 420 హామీలు ఇచ్చి తెలంగాణలో ఆదికార%శీ%లోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల అమలు కానీ హామీలు ఇచ్చి వాటి అమలు బాధ్యత తనదేనని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు ఏ రకంగా గ్యారంటీ ఇస్తాడని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు ఢిల్లీ ప్రజలకు తెలుసని, రేవంత్ రెడ్డి హామీలను నమ్మే పరిస్థితిలో ఢిల్లీ ప్రజలు లేరని అన్నారు. గతంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను లిక్కర్ కుంభకోణంలో అరెస్టు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అతనికి అండగా నిలబడి, రాజకీయ కక్షలో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేజ్రీవాల్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని గగ్గోలు పెట్టిన రేవంత్ రెడ్డి,(కాంగ్రెస్ పార్టీ) నిన్న ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మరి లిక్కర్ స్కాం సూత్రధారి కేజ్రీవాల్ అని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా కేజ్రీవాల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నిజం తెలుసుకున్నందుకు సంతోషమన్నారు. ఓట్లు, సీట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది అనడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడిన మాటలు నిదర్శనమని ఆరోపించారు.ఇటీవల జరిగిన మహారాష్ట్ర,హరియన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, కానీ అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టారని గుర్తు చేశారు. రేపు జరగబోయే ఎన్నికల్లో కూడా ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఢిల్లీలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు.

## మచ్చలేని మార్క్సిస్టు మహానాయకుడు జ్యోతిబసు



**–సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 ( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

మచ్చలేని మార్క్సిస్తూ మహా నాయకుడు జ్యోతిబసు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు స్థానిక మంచి కంటి భవన్లో సిపిఎం మొదటి బ్యూరో సభ్యులు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు 15వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా జ్యోతిబసు చిత్రపటానికి మచ్చ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం వ్యవస్థాపకులలో ఒకరిగా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని సేవలు అందించారని పార్టీ పొలిటి బ్యూరోలో ఉంటూ బెంగాల్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి జ్యోతిబసు విశేషమైన కృషి చేశారని ఆయన కొనియాడారు బెంగాల్ ముఖ్యమంత్రిగా 23 సంవత్సరాల పాటు పనిచేసి బెంగాల్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేకించి భూసంస్కరణలు తీసుకొచ్చి 14 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడంలో పేదరికం నుండి బెంగాల్ ప్రజలను ఆదుకోవడంలో జ్యోతిబసు ముఖ్యమంత్రిగా కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు రష్యాలో సోవిటి యూనియన్ పతనం అయినప్పుడు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా బెంగాల్ రాష్ట్రంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సదస్సు ఏర్పాటు చేసి సోషలిజానికి కాలం చెల్లి లేదని పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంగా సోషలిజం మాత్రమేనని సోవియట్ యూనియన్ కుప్పకూలినంత మాత్రాన ప్రపంచ కమ్యూనిస్టులు బెంబేలెత్తాల్సిన అవసరం లేదని వారికి స్ఫూర్తినిచ్చారు. ముఖ్యమంత్రిగా బెంగాల్ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించాలని దేశమంతా మత ఘర్షణ జరుగుతున్న సందర్భంలో బెంగాల్ రాష్ట్రాన్ని ప్రశాంతంగా శాంతి భద్రతలు కాపాడడంలో ముఖ్యమంత్రిగా జయప్రదం అయ్యాడని కొనియాడారు జ్యోతిబసు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బెంగాల్ రాష్ట్రంలో ఎలాంటి మత ఘర్షణలకు అవకాశం లేదని మతసామరస్యం కాపాడే విధంగా పరిపాలించారని తెలిపారు. నేడు బిజెపి అనుసరిస్తున్న మతోన్మాది విధానాల నుండి భారత ప్రజాస్వామ్యం కల్పించిన మతసామరస్యాన్ని కాపాడడానికి పోరాటాల నిర్వహించడమే జ్యోతిబస్కు అందించే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ జిలకర పద్మ భూక్య రమేష్ నాయకులు డి వీరన్న ఎం.వి అప్పారావు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాట్లు విరమించుకోవాలని తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మని

## హైదరాబాద్ రాజ్ భవన్ లో కలిసిన గిరిజన సంఘాల జేఏసీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**పాల్వంచ,కొత్తగూడెం సుజాతనగర్ మండలాలలోని ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ (కేయుడిఏ) రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసిన గిరిజన సంఘాల నాయకులులి లిగిరిజన సంఘాల జేఏసీ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల హక్కులు,చట్టాలకు తీవ్రవిఘాతంపాల్వంచ,కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన పాల్వంచ ఏజెన్సీ,మున్సిపాలిటీ వివాదం కోర్టులో నడుస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ చేయడం చట్ట విరుద్ధంలిగిరిజన ఆదివాసి షెడ్యూల్ ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధం 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 జెడ్ సి ప్రకారం ప్రకరణ 244(1) 244(2) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు,వర్తింపులో మినహాయింపు ఉందని స్పష్టంగా చట్టం చెబుతున్న రామవరం ఏజెన్సీ పరిధిలో ఉన్న 7 వార్డులను మున్సిపల్ కార్పొరేషన్ లో కలపడం రాజ్యాంగ విరుద్ధంలిమున్సిపల్ కార్పొరేషన్ పేరుతో రాబోయే నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా ఎస్టి నియోజకవర్గం కాకుండా చేసే కుట్రలిఈరోజు హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో భేటీ అయినా గిరిజన సంఘాల జేఏసీ నాయకులతో గవర్నర్ సుదీర్ఘంగా చర్చించి 5 వ షెడ్యూల్లో భూభాగాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం రాజ్యాంగ రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కోరుతామని పేర్కొన్నారు.కొత్తగూడెం,పాల్వంచ సుజాతనగర్ రామవరం ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ చేయడం ముమ్మాటికి గిరిజన హక్కులను,చట్టాలను కాలరాయడమేనని ఏజెన్సీ ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ చేస్తే గిరిజనులకు రావలసిన ఫలాలు,హక్కులు, చట్టాలు నీరుగారే ప్రమాదం ఉందని 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 జెడ్ సి ప్రకార ప్రకరణ244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలు,బడిసా బిక్షం ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు. బానోత్ రాములు నాయక్ టీఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి , టీఎస్ టీటీఎఫ్ జిల్లా నాయకులు సపావత్ బాలకృష్ణ, సేవాలాల్ సేన నాయకులు బట్టు కృష్ణ బట్టు వీరన్న వీరు నాయక్ జరుపుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన లారీ ... రాకపోకలకు ఇబ్బంది



**మహమ్మదాబాద్. జనవరి 17. మన వార్త ప్రతినిధి :** మహమ్మదాబాద్ సమీపంలో రోడ్డుపై లారీ నిలిచిపోవడంతో దాదాపు రెండు గంటల పాటు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినాయి. మహబూబ్నగర్ చించోలి ప్రధాన రహదారిపై మహమ్మదాబాద్ రామాలయం సమీపంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పక్క నుంచి వెళ్లే దారిలో లారీ నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ప్రోక్లేన్ సహాయంతో లారీని పక్కకు నెట్టివేశారు. వాహనాలను ఒక్కొక్కటిగా నెమ్మదిగా పంపించేశారు.

## జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం



**–పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి :డిఎస్పీ రెహమాన్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17 ( మన వార్త ప్రతినిధి )**

ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్కార్యక్రమంప్రారంభమయ్యింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు.ఈ రోజు నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతోనిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ ఈ సందర్భంగా అన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాధ్యతగా పనిచేయాలని తెలిపారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,హొంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**–సీడీపిఓ: శ్రీమతి....**

**శంకరపట్నం:జనవరి17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపిఓ శ్రీమతి అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ అంగన్వాడి-2లో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపిఓ శ్రీమతి,మండల మెడికల్ ఆఫీసర్ గొట్టే శ్రవణ్ హాజరయ్యారు. పిల్లల ఎదుగుదల మహిళల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. కిచెన్ గార్డెన్ ప్రతి ఒక్కరి ఇంట్లో ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అన్న ప్రసాన అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, హెల్త్ సూపర్వైజర్ అనిల్,సరోజన, పోషణ్ అభియాన్ ప్రణీత, ఏఎన్ఎం గీత, అంగన్వాడీ టీచర్లు పద్మ,స్వరూప,శోభ, ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్ట్ లు పని చెయ్యాలి



**– మన వార్త దిన పత్రిక రిపోర్టర్ శ్రీకాంత్ కి అభినందనలు...**

**– మన వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...**

**హసన్ పర్తి (మన వార్త ప్రతినిధి)**జనవరి 17:సమాజం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకమని హసన్ పర్తి ఇంచార్జి ఎంపిడివో కార్ణకర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ లో మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారి. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి సూపర్ డెంట్ సురేష్,ఏపిఓ విజయలక్ష్మి,మన వార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 17( మన వార్త ప్రతినిధి):**

శనార్తి తెలంగాణ పత్రిక, క్యూ న్యూస్ అధినేత మరియు ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు కొంగటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లన్న ఎమ్మెల్సీ గా గెలిచాక చేస్తున్న మొదటి పుట్టినరోజు కావడం వలన మల్లన్న టీం సంబరంగా జరుపుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ టీం ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ స్పందన ఆర్ఫన్ అనాధ ఆశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు బ్రెడ్ మరియు స్వీట్లు పంపిణీ చేశారు. జమ్మికుంట లో కేక్ కట్టింగ్ కార్యక్రమం అనంతరం అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ బహుజనుల అధికారం కోసం పాటుపడుతున్న మల్లన్న కోసం టీం ఎప్పుడూ వెన్నంటే ఉంటుందని, మల్లన్న ఆశయసాధనలే మా లక్ష్యంగా కదులుతాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్, మల్లన్న టీం జమ్మికుంట సోషల్ మీడియా ప్రతినిధి ముస్తఫా, వీణవంక మండల అధ్యక్షుడు రేగల్ల వినయ్ చందర్,ఇల్లదనకుంట,దేవరాజ్,నేదుర్ కుమార్,సాగర్,రమేష్,శ్రీనివాస్,కిరణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపి డాక్టర్లు



**ఈ ప్రాంతం పైన అవగాహన లేకుండా అర్థరహితంగా మాట్లాడుతున్న చల్మెడ....**

**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున ఆర్ఎంపీ క్లినికుల పైన రైడింగ్ చేసిన అధికారులు శుక్రవారం రోజున చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ దీన్ని వక్రీకరిస్తూ ఆర్ఎంపీల పైన కావాలని ఆది శ్రీనివాస్ రైడింగ్ చేపిస్తున్నాడని తప్పుగా మాట్లాడడం జరిగింది. దీన్ని తీవ్రంగా వేములవాడ ఆర్ఎంపీలు అందరం దీనిని పూర్తిగా ఖండిస్తున్నామ అని అన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావువి పూర్తిగా అవగాహన లేని అర్థనైతమైన మాటలు అని మేము తెలియజేస్తున్నాము. అని వారన్నారు. ఆర్ఎంపి పిఎంపీలమైన మాకు ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నారు కావాలని వారి స్వార్థ రాజకీయం కోసం అవగాహన లేకుండా చెల్మెడ మాట్లాడారని పూర్తిగా తప్పుపడుతున్నాము. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఏమి చేయలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ట్రైనింగ్ ఇప్పించింది. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే మాకు చేదోడు వాదోడిగా ఉంటుంది. అని తెలియజేస్తున్నాము. అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి రవీందర్, వెంకన్న, సోయినేని కరుణాకర్. వాసాల రాజేందర్. బాలయ్య, నరేందర్ శంకర్ నరసయ్య, దాసు వెంకన్న. సుధాకర్ అంజయ్య సుమారు 50 మంది ఆర్ఎంపి పిఎంపి లు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కు వినతి పత్రం



**గంభీరావుపేట జనవరి 17 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు గ్రామస్తులు శుక్రవారం రోజునడాక్టర్ గౌటే గణేష్, పెద్దూరి పరశురాం గౌడ్ ఆధ్వర్యంలో రాజుపేట కొత్తపల్లి గ్రామం నుండి గంభీరావుపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. కొత్తపల్లి గ్రామానికి పోయే రోడ్డు గుంతలుగా పడి ఇబ్బందికరంగా ఉన్నది. పోవడానికి రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. రోడ్డు గురించి చాలాసార్లు అప్పుడున్న శాసనసభ్యులు, మంత్రి కె.టి.ఆర్. కు చాలాసార్లు విన్నవించుకోవడం జరిగిందిఅని, కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజీనగర్ బోర్డర్ వరకు (3కి.మీ. దూరం) రోడ్డు గురించి చాలా ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహారదీక్షలు, భిక్షాటనలు, రోడ్డు పైన వరినాట్లు వేసి నిరసనలు తెలిపాము. రోడ్లు గుంతలుగా ఉండుటవలన, బస్సు సౌకర్యం సరిగ లేనందున గర్భిణీస్త్రీలకు, విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారినది. చాలాసార్లు కె.టి.ఆర్. విన్నవించుకున్నా అయినప్పటికి కూడా ఎటువంటి శ్రద్ధ తీసుకోలేదు. అప్పుడు అఖిలపక్ష ఆధ్వర్యంలో శ్రమదానంతో గ్రామప్రజలు అందరము కలసి తాత్కాలికంగా గుంతలు అన్ని మట్టి పోసి పూడ్చుకున్నాము. అని,గ్రామంలోని ప్రజల దగ్గర సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్ గారికి వినతిప్రతం సమర్పించడం జరిగిందని. ఆనాటి ఎమ్.ఎల్.ఏ. మంత్రి కె.టి.ఆర్. 10 సంవత్సరాల పరిపాలనలో కాలయాపన చేసి ఎలక్షన్ ముందు వచ్చి 5.4 కోట్ల రూపాయలు నుంజూరు అయినాయి అని చెప్పి శిలాఫలకం వేసినారు. ఇదంతా ఓట్లకోసం చేయడం జరిగినది. కాని ఆపని ఇప్పటివరకు పూర్తికాలేదు. కావున మీరు మా గ్రామప్రజలయందు దయతలచి డబుల్ రోడ్లు వేయించగలరని కోరి ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాజుపేట సర్పంచ్ సత్యం ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, గంభీరావుపేట గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ, మహేష్ యాదవ్, సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రావణ్ యాదవ్, రాజు గౌడ్, మహేష్, పోశెట్టి, అవినాష్, మధు యాదవ్, పిట్ల రఘు నాందేడ్ అనిల్, దాసరి సాగర్ బి పోశెట్టి ,సముద్రాల రమేష్ ,మూడుకి ప్రవీణ్, బట్టు ప్రవీణ్, వెంకట్, మూడుకే కిష్టయ్య, అర్కోట్ స్వామి, రమేష్, శ్రీకాంత్, నవీన్, తోపాటుకొత్తపల్లి, రాజుపేట గ్రామానికి చెందిన ప్రజలు మహిళాలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.

# ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వకుండా దాడులేమిటి?



**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆరు నెలల శిక్షణ ఇచ్చి 2009 యాక్టును అమలు చేస్తాం. అని మేనిఫెస్టోలో పెట్టారు. వచ్చి ఏడాది అవుతోంది. కానీ.. నేటికి ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వలేదు. వారిని ఎలా ముందుకు వెళ్లాలో చెప్పడం లేదు. గత రెండురోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కక్ష పూరితంగా దాడులు చేస్తున్నారు. అందుకే ప్రస్తుతం ప్రెస్‌మీట్ పెట్టక తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో తక్షణ వైద్యసేవలకు వారే ఉపయోగపడుతున్నారు. అటువంటి వారిపై కక్ష సాధింపులు ఎందుకు? రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ దాడులు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏక కాలంలో దాడులు చేస్తున్నారు. ఇన్నాళ్లుగా లేని దాడులు ఇప్పుడెందుకు చేస్తున్నారు. మీకు ఎమైనా ప్రజల నుంచి ఫిర్యాదొలొచ్చాయా? లేక ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? ఆ విషయాలను ప్రజలకు వివరించండి. నిజంగానే ఫిర్యాదులొస్తే.. దానికి గల కారణాలు ఏమిటో చూడాలి. అప్పుడు సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. కానీ.. వీటన్నింటిని పక్కన పెట్టి.. ఆర్ఎంపీలను టార్గెట్ చేయడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అందుకే.. వారికి మద్ధతు ప్రకటిస్తున్నాం. ఒక్క మాట గట్టిగా చెపుతున్నాను. నిజంగానే గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆర్ఎంపీల ద్వారా వైద్యం అందాలంటే.. వారిపై చర్యలు తీసుకోవడం..దాడులు చేయడం కాదు.. వారికి శిక్షణ ఇవ్వండి. వారిని ఉత్తములుగా తీర్చి దిద్దండి. అంతేకాదు.. వారు శిక్షణద్వారా నేర్చుకున్న మేరకు ఎంత వరకు ఏ తరహా వైద్యం చేయాలో నిర్దేశించండి. ఆ పరిధి దాటితే వారిపైచర్యలు తీసుకుంటే..అప్పుడు ప్రజలు హర్షిస్తారు. అంతే తప్ప.. ఆర్ఎంపీలపై ఇష్టానుసారం దాడులుచేసి వారిని భయభ్రాంతులకు గురిచేయడం సముచితం కాదు. నిజానికి వారిపై జరుగుతున్న దాడుల విషయాన్ని ఇప్పటికే.నేను ఒక్కటే డిమాండ్ చేస్తున్నా. ఇప్పటికైనా ఆర్ఎంపీలు,పీఎంపీలపై అధికారులు దాడులు నిలిపివేయాలి. వారికి శిక్షణ ఇచ్చి అందుకు తగినవిధంగా సర్టిఫికెట్లు,లైసెన్స్‌లు మంజూరు చేసి.. వారు పల్లె ప్రజలకు సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా. ప్రధానంగా.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొంత కాలంగా చూస్తే.. అధికారులు పలు అంశాల్లో బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసి చర్యలు తీసుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రేపు ఏది జరిగినా..సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కొంత మంది నాయకుల మాటలను పట్టుకొని. అధికారులు దూకుడుగా వ్యహరిస్తే.. ఆ తదుపరి ప్రతి విషయంలోనూ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచిస్తున్నా.

# ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ఆర్ఎంపీలపై దాడులు అర్థ రహితం



**–బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు...**

**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన చల్మెడస్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని, డిఎంహెచ్వో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి ప్రవర్తిస్తున్నారని, విధులు నిర్వర్తించాలని లేకుంటే రాజీనామా చేయాలని, లేదా లీవ్ లో వెళ్ళిపోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని దానిని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మర్చిపోవద్దన్నారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, సిరిగిరి చందు, కొండ కనకయ్య, నరాల శేఖర్, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సుంకపాక రాజు, సంధ్యరాణి, సందీప్, రాకేష్, సాయి, ఉమర్, రఫీక్ , అసద్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు డప్పుల అశోక్, ప్రభాకర్ రావు, మంతెన సంతోష్, ప్యాక్స్ ఛైర్మెన్ రామ్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు..

### మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన

# వేములవాడ రూరల్ ఎస్సై మారుతి




**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**
మన వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్న వేములవాడ రూరల్ ఎస్సై.మారుతి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బేటి ప్రవీణ్, మన వార్త రిపోర్టర్లు శ్రీధర్, సంతోష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు



**-నిర్మాణం చేస్తున్న పర్యవేక్షణ చేయని అధికారులు..**

**వాజేడు జనవరి 17 మనవార్త**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని చంద్రుపట్ల, పేరూరు గ్రామాల్లో ఈ గ్రామాల నుండి గోదావరి వద్దకు రోడ్డుకు ఇరువైపులా వ్యవసాయ పంటలు ఉ ఒడటంతో మూడు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం బిటీ రోడ్డు సెంక్షన్ చేసింది.ప్రస్తుతం సిసి రోడ్డు వేస్తున్న కాంట్రాక్టరే ఈ రహదారిలపై బిటీ రోడ్డు మూడు సంవత్సరాల క్రితం అధికారులతో కుమ్మకై నాసిరకంగా నిర్మించారు.బిటీ రోడ్డు వేసిన సంవత్సరంలో గోదావరి వరదలు భారీగా రావడంతో పేరూరు, చంద్రుపట్ల గ్రామాలల్లో బిటీ రోడ్డు కొట్టుకుపోయింది.అప్పటి నుండి గుత్తేదరు ఈ రోడ్ల వైపు తొంగి చూసిన దకలలు లేవు. చంద్రుపట్ల,పేరూరు గ్రామాలలో గోదావరి ఉధృతికి కొట్టుక పోయిన రోడ్డుకు సిసి రోడ్డు భవనాల శాఖ అధికారులు సెంక్షన్ చేయించారు.ప్రస్తుతం పేరూరు గ్రామంలో సిసి రోడ్డుపై రెండు బిట్లుగా వేడెల్పుగా గుత్తేదారు నిర్మించారు.అనంతరం చంద్రుపట్ల గ్రామంలో గత ఆరు రోజులుగా సిసి రోడ్డు పేరూరు లో నిర్మించిన రోడ్డు కంటే వేడెల్పు తక్కువగా సిసి రోడ్డు నాసిరంగా గుత్తేదరు నిర్మిస్తున్న అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మకై పర్యవేక్షణ చేయడం లేదు.సిసి రోడ్డు నిర్మిస్తున్న సమయంలో అధికారులు పర్యవేక్షణ చేసి కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించకుండా,పేరూరు గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డుల వేడెల్పుగా చంద్రుపట్ల గ్రామంలో నిర్మించేవిధంగా చేయాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

## రహదారి భద్రత మాసోత్సవ అవగాహన ఫ్లెక్సీ ల ఏర్పాటు




**-వేములవాడ రూరల్ మండల గ్రామాలలో ఏర్పాటు -సి ఐ. శ్రీనివాన్.....**

**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రహదారి భద్రత మాసోత్సవం లో భాగంగా వాహన దారులకు రహదారి భద్రత గురించి అవగాహన కొరకు వేములవాడ రూరల్ మండలం గ్రామాలలో ని ముఖ్య కూడళ్లు హన్మాజిపేట, మర్రిపల్లి, వట్టెంల వద్ద ఫ్లెక్సీ లు వేములవాడ రూరల్ ఎస్సై మారుతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై. మారుతీ మాట్లాడుతూ ప్రతీ వాహన దారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ భద్రం గా ఇల్లు చేసుకోవాలి ప్రతీ వాహన దారుడు రహదారి భద్రత నియమాలు పాటించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ ఎం పి డి వో శ్రీనివాస్ , ప్రజలు, వాహన దారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదితో ఆల్ ఫోర్స్ చైర్మన్ భేటీ



**వేములవాడ జనవరి 17, ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను శుక్రవారం కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

# శివదీక్ష సత్రంకు కొమురవెల్లి అమూల్య విరాళం



**వేములవాడ జనవరి 17, ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని శివదీక్ష సత్రంలో శాశ్వత అన్నదానంకు కొమురవెల్లి మునిశ్వర్, పావని ల కుమార్తె అమూల్య చేతుల మీదుగా రూ. 11,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు మాట్లాడుతూ అన్నదానికి విరాళం అందజేసిందకు కొమురవెల్లి మునిశ్వర్,పావని దంపతులకు వారి కుమార్తె అమూల్య కు ధన్యవాదాలు తెలిపారు.వారి కుటుంబానికి రాజన్న ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 20 న హన్మకొండలో వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక భారీ ప్రదర్శన



**-ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం...**
**-పుట్ట రవి మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు....**
**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ....**

**హసన్ పర్తి జనవరి17(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: 20 వ తేదీన హనుమకొండ లో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. హసన్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి రాజరపు భిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిథులుగా పాల్గొన్న పుట్ట రవి మాదిగ, గద్దల సుకుమార్ మాదిగల మాట్లాడుతూ “ ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థ పరులైన మాలలు ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వనికి నిదర్శనమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలి పోవద్దని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డా. పృథ్వీ రాజ్ యాదవ్, విమలక్క, తెలంగాణ విఠల్ ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండ లో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని,టీఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ మారపల్లి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేష్ మాదిగ సీనియర్ నాయకులు హసన్ పర్తి మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్ మాదిగ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోడ యుగంధర్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జన్ను రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ డప్పు కళాకారుల బృందం జిల్లా నాయకులు కేత పాక మైపాల్ బృందం మాదిగ టిఆర్ఎస్ నాయకులు చేతల్ల వేణుగోపాల్ మాదిగ మేకల సదానందం మాదిగ,దామెర సాగర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన వేములవాడ పట్టణ సీఐ. వీరప్రసాద్



**వేములవాడ జనవరి 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**
మన వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్న వేములవాడ పట్టణ సీఐ. వీరప్రసాద్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం సీఐ. వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బేటి ప్రవీణ్, మన వార్త రిపోర్టర్లు శ్రీధర్, సంతోష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ



**-పాత రేషన్ కార్డులపై కీలక నిర్ణయం...**
**-కొత్త రేషన్ కార్డుల పై గ్రామాల్లో సర్వే...**

**సైదాపూర్ జనవరి 17 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
ఈనెల 26 నుంచి రాష్ట్రంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సైదాపూర్ మండలం దుద్దెనపల్లి, ఎగ్లాస్పూర్, గర్రెపల్లి, సోమవారం, వెన్నంపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మంత్రి గారు పరామర్శించారు. అనంతరం ఆయన దుద్దెనపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.అర్హత లేని వారికి రేషన్ కార్డులు మంజూరు చేయవద్దని అధికారులను హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల మంజూరు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఈనెల 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అర్హుల జాబితాను విడుదల చేసి పథకాలను అమలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.మండలంలోని బొమ్మకల్ నుంచి హుజురాబాద్ వరకు రూపాయలు 5.27 కోట్ల నిధులతో తార్ రోడ్డును నిర్మిస్తామని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ గారు, వేన్కేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి గారు,పార్టీ సీనియర్ నాయకులు గుడారం శ్రీనివాస్, మేకల రవీందర్, మిట్టపల్లి కిష్టయ్య, చాంద్ పాషా, లంకదాసరి మల్లయ్య, న్యాదండ్ల రాజ్ కుమార్, బొమ్మగాని రాజు, కూతురు విద్వాన్ రెడ్డి, శ్రీనివాస్, చాడ కొండల్ రెడ్డి, వెంకటేశం, మునిగంటి సంతోష్, వేముల శ్రీనివాస్, గొల్లపల్లి యాదగిరి, వేముల సురేష్, భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సాయికుమార్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి బోనగిరి అనిల్ గారు, ఆసరి రఘు,తిరుపతి నాయక్,వెంకటేష్,అజయ్, శ్రీనివాస్,రాహుల్, శ్రీ రాగన్ , మణిదీప్, తదితరులు ఉన్నారు.

# టీకన్సల్ట్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ నెట్వర్క్ ద్వారా అంతర్జాతీయ వైద్య విప్లవం

**- టీకన్సల్ట్ చైర్మన్ సందీప్ మక్తాల ప్రకటించిన వినూత్న ఆలోచన...**
**- 100ం వైద్య నిపుణులు టీకన్సల్ట్ గ్లోబల్ హెల్త్కేర్ విప్లవానికి తోడ్పాటు...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,జనవరి17 మనవార్త.** టీకన్సల్ట్ చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల ఆధ్వర్యంలో, టీకన్సల్ట్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ నెట్వర్క్ పేరుతో విప్లవాత్మక ఆరోగ్యచర్య ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఆలోపతి, ఆయుర్వేదం, నేచురోపతి, హెూమియోపతి వంటి వివిధ వైద్య పద్ధతులను సమన్వయంగా కలిపి, సమగ్ర ఆరోగ్యసేవలు అందించడానికి కృషి చేస్తోంది. ఇది మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, అంతర్జాతీయ రోగులకు భారతీయ సంప్రదాయ వైద్య విధానాల గొప్పతనాన్ని పరిచయం చేయడానికి మంచి అవకాశం. ఆయుర్వేదం, యోగ, నేచురోపతి వంటి భారతీయ సంప్రదాయ వైద్య విధానాలను ప్రపంచానికి అందించడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుంది. 63 దేశాలకు తమ కార్యకలాపాలను విస్తరించిన టిఐహెచ్ఎన్, ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలను పునర్ నిర్వహించేందుకు సిద్ధమైంది.టిహబ్ లో జరిగిన అధికారిక ప్రారంభ కార్యక్రమంలో టీకన్సల్ట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు ఈశ్వర్ కోట, రాజీవ్ రావులపాటి, చల్లా నరేందర్, వంశీ తిరునహరి హాజరయ్యారు. ఈ విశాల దృక్పథానికి మద్దతుగా ఇప్పటికే 100కుపైగా వైద్య నిపుణులు భాగస్వాములయ్యారు.సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ”టిఐహెచ్ఎన్ ద్వారా,టీకన్సల్ట్ ఆధునిక వైద్యాన్ని భారతీయ సంప్రదాయ వైద్య పద్ధతులతో మిళితం చేస్తూ, రోగులకు సమగ్ర ఆరోగ్య అనుభవాన్ని అందించడమే లక్ష్యం” అని తెలియజేశారు.ఈ కార్యక్రమం సమగ్ర ఆరోగ్య సేవల రూపకల్పనలో భారతదేశాన్ని ఆధునిక, సంప్రదాయ వైద్యపద్ధతుల నాయకుడిగా నిలిపేందుకు టీకన్సల్ట్ యొక్క కట్టుబాటును దృఢంగా సూచిస్తోంది.ఈ ప్రణాళిక, భారతీయ సాంప్రదాయ వైద్యం లేదా విధానాలను ఆశించే 63 ఇతర దేశాల పౌరులతో పాటు, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న భారతీయ పౌరులకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు మరియు వైద్య ప్రాక్టీషనర్లకు అంతర్జాతీయ అవగాహనను కల్పించగలదు. ఈ ప్రణాళిక, ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ను ప్రోత్సహించడంలో టి కన్సల్ట్ యొక్క సంకల్పాన్ని మరియు ఆధునిక, సాంప్రదాయ వైద్య విధానాల్లో భారత్ను గ్లోబల్ లీడర్గా స్థాపించడాన్ని ప్రతిబింబిస్తుంది. అదనంగా, భారతదేశ వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భారత ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇస్తుందన్నారు.

